Newspaper – Surya

Date – 31st July 2026

ఐఎస్బీ విద్యార్థులకు జేసీ ఫ్లవర్స్ స్కాలర్‌షిప్లు

ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్బీ) విద్యార్థులకు ఆర్థిక భారం లేకుండా ఉన్నత మేనేజ్మెంట్ విద్యను అందించేందుకు జేసీ ఫ్లవర్స్ అసెట్ రీకన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (జేసీఎఫ్ ఏఆర్సీ) మూడేళ్లపాటు స్కాలర్‌షిప్లను అందించనున్నట్లు ప్రకటించింది. ఈ కార్యక్రమం ద్వారా ఐఎస్బీ పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్మెంట్ (పీజీపీ), పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్మెంట్ ఫర్ యంగ్ లీడర్స్ (పీజీపీ--వైఎల్) కోర్సుల్లో మొత్తం 30 మంది విద్యార్థులు లబ్ధి పొందనున్నారు. ప్రతి విద్యా సంవత్సరంలో రెండు కోర్సుల నుంచి ఐదుగురు చొప్పున మొత్తం 10 మంది ప్రతిభావంతులకు 100 శాతం ట్యూషన్ ఫీజు మినహాయింపు కల్పించనున్నారు. ప్రతిభ కలిగిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు లేకుండా నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని ప్రపంచ స్థాయి మేనేజ్మెంట్ విద్యను అభ్యసించేందుకు ఈ స్కాలర్‌షిప్లు దోహదపడతాయని జేసీఎఫ్ ఏఆర్సీ, ఐఎస్బీ ప్రతినిధులు తెలిపారు.

English Translation

J.C. Flowers Scholarships for ISB Students

JC Flowers Asset Reconstruction Pvt Ltd (JCFARC) has announced that it will offer scholarships for three years to provide education. A total of 30 students will benefit from ISB's Post Graduate Programme in Management (PGP) and Post Graduate Programme in Management for Young Leaders (PGP-YL) courses. A total of 10 meritorious students will be given 100 per cent tuition fee waiver in every academic year, five from two courses. Representatives of JCFARC, ARC and ISB said that these scholarships will enable talented students to develop leadership qualities without financial difficulties and pursue world-class management education.